నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06.
nipuna
Every Wednesday Free Supplement
3 జనవరి 2024
పేజీలు 8

అమెరికాలో అంబేద్కర్ విగ్రహం

అమెరికా, మేరీల్యాండ్ సబర్డ్ ప్రాంతంలోని అకోకీక్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన 19 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అక్టోబర్ 14న ఆవిష్కరించారు. భారత్ వెలుపల అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. దీనికి 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ'గా పేరు పెట్టారు.

తెలంగాణ

5వ పేజీ తరువాయి

ఎన్నికలు

- రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 30న జరిగిన ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 3న వెల్లడయ్యాయి. కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డిసెంబర్ 7న సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీల అమలుకు మార్గం సుగమం చేస్తూ 'అభయహస్తం' పేరిట చట్టం తేవడానికి ఉద్దేశించిన ముసాయిదాపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు.

జనవాణి-కాలుష్య నివారణ యాప్

- పర్యావరణ కాలుష్యానికి సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీ) 'జనవాణి-కాలుష్య నివారణ' అనే యాప్‌ను రూపొందించింది. దీన్ని పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ డిసెంబర్ 17న ఆవిష్కరించారు.

గడ్డం ప్రసాద్ కుమార్

- రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ డిసెంబర్ 13న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీలో ప్రొటెంస్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ వ్యవహరించారు.

శాఖల కేటాయింపు

- రాష్ట్ర నూతన మంత్రివర్గం డిసెంబర్ 9న ప్రమాణం చేసింది. రేవంత్ రెడ్డి- పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు, కేటాయించని ఇతర శాఖలు. మల్లు భట్టి విక్రమార్క- ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖలు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి- నీటిపారుదల, పౌరసరఫరాలు. దామోదర రాజనరసింహ- వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ. కోమటిరెడ్డి వెంకట రెడ్డి- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు- ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాలు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి- రెవెన్యూ, గృహనిర్మాణం, పౌరసంబంధాలు. పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ సంక్షేమం. కొండా సురేఖ- అటవీ-పర్యావరణం, దేవాదాయ శాఖ. అనసూయ (సీతక్క)- పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం. తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత. జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్, పర్యాటక-సాంస్కృతిక, పురావస్తు.

ఐటీ శాఖకు అవార్డులు

- ఈటీ గవర్నమెంట్ డిజిటెక్ కాంక్లేవ్, అవార్డ్స్-2023 గోవాలో ఆగస్టు 4 నుంచి 6 వరకు నిర్వహించారు. తెలంగాణ ఐటీ శాఖకు రెండు అవార్డులు ఆగస్టు 5న అందజేశారు. రోడ్డు భద్రతపై 'ఇంటెలిజెంట్ సొల్యూషన్స్ ఫర్ రోడ్ సేఫ్టీ త్రూ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్', వన్యప్రాణులను గుర్తించే 'వైల్డ్‌లైఫ్ స్పీసిస్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్'లకు ఈ అవార్డులు దక్కాయి.

మహాలక్ష్మి

- 'మహాలక్ష్మి' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న అసెంబ్లీ ప్రాంతంలో ప్రారంభించారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే పథకం ఇది.

గోల్కొండ కోటకు క్యూఆర్ కోడ్

- గోల్కొండ ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సైన్ లాంగ్వేజ్ (సైగల భాష)తో కూడిన విజువల్ స్టోరీ టెల్లింగ్ క్యూఆర్ కోడ్‌ను ఆగస్టులో ప్రారంభించారు. కోట చరిత్ర విశేషాలు సదర్శకులకు, బధిరులకు తెలపడానికి సైన్ లాంగ్వేజ్‌తో పాటు వివిధ భాషల్లో దీనిలో అందుబాటులో ఉంచారు.

డిజిటల్ సిటిజన్స్ సమ్మిట్

- హైదరాబాద్‌లోని టీ హబ్‌లో 5వ డిజిటల్ సిటిజన్స్ సమ్మిట్‌ను నవంబర్ 2 నుంచి 4 వరకు నిర్వహించారు. 'ప్రజాస్వామ్య బలోపేతానికి అంతర్జాల వినియోగం' అనే థీమ్‌తో డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్ (డీఈఎఫ్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ పాలసీ అండ్ ప్రాక్టీస్ (సీడీపీపీ) సంయుక్తంగా ఈ సమ్మిట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ-గవర్నెన్స్, మానవహక్కులు-ఇంటర్నెట్, భవిష్యత్తులో అంతర్జాలం తదితర అంశాలపై చర్చించారు.

అంతర్జాతీయం

3వ పేజీ తరువాయి

వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ

- వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ సెప్టెంబర్ 29న ప్రచురించిన 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్-2023'లో భారత్ 40వ ర్యాంకులో నిలిచింది. 2015లో భారత ర్యాంక్ 81. 132 దేశాల పనితీరు ఆధారంగా ఈ సూచిక రూపొందించారు.

జిలాండియా

- ఆక్లాండ్‌లోని న్యూజిలాండ్ క్రౌన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ జీఎన్ఎస్ సైన్స్ పరిశోధకులు సెప్టెంబర్‌లో కొత్త ఖండం 'జిలాండియా' మ్యాప్‌ను విడుదల చేశారు. ప్రాచీన గోండ్వానా ఖండంలో భాగమైన జిలాండియా కాలక్రమంలో వేరుపడినట్లు భావిస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో 2 కి.మీ. లోతులో ఉన్న ఈ ఖండం సుమారు 94 శాతం నీటిలో ఉంది. మిగతా ప్రాంతం చిన్న చిన్న దీవులుగా ఉంది. ఈ ఖండం మొత్తం విస్తీర్ణం 4.9 మిలియన్ చదరపు కి.మీ.. దీంతో ప్రస్తుతం ఖండాల సంఖ్య 8కి చేరుతుందని భావిస్తున్నారు.

యుద్ధ అభ్యాస్

- అమెరికాలోని అలస్కాలో 'యుద్ధ అభ్యాస్ 23' సైనిక విన్యాసాలు సెప్టెంబర్ 25 నుంచి రెండు వారాలు నిర్వహించారు. 19వ ఈ విన్యాసాలను అమెరికా-భారత్ సంయుక్తంగా చేపట్టాయి. ఏటా జరిగే ఈ విన్యాసాల్లో భాగంగా ఈసారి పర్వత ప్రాంతాలు, అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సైనిక దళాల మోహరింపు నేపథ్యంగా జరిగాయి.

త్రైపాక్షిక విన్యాసాలు

- ఇండో-పసిఫిక్ సముద్ర జలాల్లో భారత్-ఆస్ట్రేలియా-ఇండోనేషియా మధ్య తొలి త్రైపాక్షిక విన్యాసాలు సెప్టెంబర్‌లో నిర్వహించారు. దీనిలో భారత్ నుంచి ఐఎన్ఎస్ సహ్యాద్రి పాల్గొంది.

సీటీబీటీ నుంచి వైదొలగిన రష్యా

- సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం (సీటీబీటీ) నుంచి వైదొలగుతున్నట్లు రష్యా అధికారికంగా నవంబర్ 2న ప్రకటించింది. దీనికి సంబంధించిన బిల్లుపై ఆ దేశ పార్లమెంటు ఆమోదించింది. 2000 సంవత్సరంలో రష్యా ఈ ఒప్పందంపై సంతకం చేసి దాన్ని ర్యాటిఫై చేసింది. అమెరికా ఈ ఒప్పందంపై సంతకం చేసినా ఇంతవరకు ర్యాటిఫై చేయకపోవడాన్ని కారణం చూపుతూ రష్యా సీటీబీటి నుంచి వైదొలగింది.

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2030 నాటికి జపాన్‌ను దాటి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. 2022లో భారత జీడీపీ 3.5 ట్రిలియన్ డాలర్లు ఉండగా 2030 నాటికి అది 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ప్రస్తుతం అమెరికా 25.5 ట్రిలియన్ డాలర్లతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, చైనా 18 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో, జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్లతో మూడో స్థానంలో జర్మనీ 4 ట్రిలియన్ డాలర్లతో 4వ స్థానంలో ఉన్నాయి.

సైన్స్ & టెక్నాలజీ

4వ పేజీ తరువాయి

ఆవిరితో స్టెరిలైజ్

- ఐఐటీ మద్రాస్ సైంటిస్టులు ఆవిరితో వైద్య పరికరాలను స్టెరిలైజ్ చేసే సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది సౌరశక్తితో పని చేస్తుంది. దీన్ని అక్టోబర్ 14న క్యాంపస్‌లో జరిగిన మెడికల్ క్యాంప్‌లో ఆవిష్కరించారు.

విక్రమ్-1

- దేశంలో తొలి స్వదేశీ ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1ను హైదరాబాద్‌కు చెందిన స్కై రూట్ ఏరోస్పేస్ సంస్థ అక్టోబర్ 24న ఆవిష్కరించింది. ఇది సుమారు 300 కేజీల బరువుండే పేలోడ్‌లను అంతరిక్షంలోకి తీసుకెళ్లగలదు. కేంద్ర రక్షణ మంత్రి జితేంద్ర సింగ్ దీన్ని ఆవిష్కరించారు.

మత్స్య 600

- భారత్ సముద్రయాన్ పేరిట మానవ సహిత సముద్ర గర్భ అన్వేషణను అక్టోబర్ 27న ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన 'మత్స్య 600' పేరుతో ఒక సబ్‌మెర్సిబుల్ షిప్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐవోటీ) సైంటిస్టులు తయారు చేశారు. దీంతో భారత్ ఇలాంటి

జలాంతర్గత నౌకలు గల అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ తర్వాత 6వ దేశంగా నిలిచింది.

సూరత్ నౌక

- విశాఖపట్నం తరగతికి చెందిన నాలుగు డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో నాలుగోదైన గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ నౌకకు సూరత్ అని పేరు పెట్టారు. ఒక నౌకకు ఒక పట్టణం పేరు పెట్టడం ఇదే తొలిసారి. సూరత్‌కు సంబంధించిన అధికార చిహ్నంగల నామఫలకాన్ని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ నవంబర్ 7న ఆవిష్కరించారు.

వర్సిటీ ర్యాంకింగ్

- నవంబర్ 8న విడుదలైన క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ బాంబే దేశంలో తొలి స్థానాన్ని దక్కించుకోగా, ఆసియా ఖండంలో 40వ ర్యాంకును పొందింది.

లిక్స్‌చిక్

- లిక్స్‌చిక్ (Lixchiq) పేరుతో ప్రపంచంలో తొలి చికున్‌గున్యా వ్యాక్సిన్‌ను యూరప్‌కు చెందిన వాల్గేవా కంపెనీ తయారు చేసింది. 18 ఏండ్ల కంటే ఎక్కువ వయస్సుగల వ్యక్తులు దీన్ని తీసుకోవచ్చు. దీనికి నవంబర్‌లో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఆమోదం లభించింది.

క్షయ కేసులు

- ప్రపంచంలో అత్యధిక క్షయ వ్యాధి కేసులు భారత్‌లోనే నమోదవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక గ్లోబల్ ట్యూబర్‌క్యులోసిస్ రిపోర్ట్ 2023 నవంబర్‌లో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కేసుల్లో 27 శాతం భారత్‌లోనే ఉన్నాయని నివేదిక తెలిపింది. భారత్‌లో 28.2 లక్షల కేసులు ఉండగా 3.42 లక్షల మంది ఈ వ్యాధి



బారినపడి చనిపోయినట్లు పేర్కొంది. ఈ వ్యాధి కేసుల సంఖ్య భారత్‌లో తీవ్రంగా తగ్గుతుందని 2015లో ప్రతి లక్షమంది 258 క్షయ కేసులు నమోదు కాగా, 2022 నాటికి 199కి పడిపోయింది. అయినా ఇది ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా ఎక్కువేనని పేర్కొంది.

వర్డ్ ఆఫ్ ది ఇయర్

- కొలిన్స్ డిక్షనరీ 2023 వర్డ్ ఆఫ్ ఇయర్‌గా 'ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)'ను ఎంపిక చేసింది.

ఇగ్లా-ఎస్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్

- రష్యాకు చెందిన యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిసైల్ ఇగ్లా-ఎస్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిసైల్‌ను భారత్‌కు సరఫరా చేయడానికి, భారత్‌లో ఇగ్లాను తయారు చేయడానికి రష్యా అంగీకరించి భారత్‌తో నవంబర్‌లో ఒప్పందాలు కుదర్చుకుంది.

బయోమార్కర్

- గ్రాఫిన్ ఆక్సైడ్‌కు సిస్టైన్ అనే అమైనో ఆమ్లం కలిపి దాని స్థిరత్వాన్ని పెంచే పరిశోధన ద్వారా వ్యాధులను ముందస్తుగా గుర్తించే బయోమార్కర్ల రూపకల్పనకు వీలు కలిగించే ఆవిష్కరణను ఐఐటీ గువాహటి పరిశోధకులు సాధించారు.

ఆప్ట్ రూట్

- డ్రైవర్లతో నేరుగా బేరం కుదుర్చుకొని సరకు రవాణా చేసుకోగల మధ్యవర్తి రహిత యాప్ 'ఆప్ట్ రూట్'ను ఐఐటీ మద్రాస్ సైంటిస్టులు రూపొందించారు.

వర్జిన్ అట్లాంటిక్ విమానం

- అతి తక్కువ కర్బన ఉద్గారాలను వెలువరించే పర్యావరణహిత ఇంధనం కలిగిన వర్జిన్ అట్లాంటిక్ విమానం (ఫ్లైట్ 100) నవంబర్ 28న లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం నుంచి న్యూయార్క్‌కు ప్రయాణించింది. ఇది వంద శాతం సుస్థిర విమాన ఇంధనం (ఎస్ఏఎఫ్) వినియోగించిన తొలి విమానం.

గామా రే బరస్ట్

- అంతరిక్షంలో అతి శక్తిమంతమైన గామా కిరణ పేలుడు (గామా రే బరస్ట్-జీఆర్‌బీ)ను ఇస్రో 2015లో ప్రయోగించిన ఆస్ట్రోశాట్ టెలీస్కోప్ గుర్తించింది. దీని జీవితకాలం గరిష్ఠంగా 5 ఏండ్లు కాగా ఇప్పటికీ ఇది సమర్థవంతంగా పనిచేస్తూ 600 జీఆర్‌బీలను గుర్తించింది. కృష్ణ బిలాల ఏర్పాటుకు దారితీసే అతిశక్తిమంతమైన అతి స్వల్పకాలపు పేలుళ్లే ఈ జీఆర్‌బీలు.

మల్టీ మోడల్ లాంగ్వేజ్

- గూగుల్ తన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మల్టీమోడల్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ను డిసెంబర్ 6న ఆవిష్కరించింది. ఈ అడ్వాన్స్‌డ్ ఏఐ మోడల్ టెక్స్ట్, ఫొటో, ఆడియో, వీడియో, కోడింగ్ వంటి వివిధ రకాల సమాచారాన్ని 90 శాతం కచ్చితత్వంతో అందించగలదు. ప్రస్తుతం ఇది ఇంగ్లిష్‌లో అందుబాటులో ఉండగా త్వరలో అన్ని ప్రపంచ భాషల్లో అందించనున్నారు.

ఐఎన్ఎస్ సంధాయక్

- తీర ప్రాంతాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, నావిగేషన్ మార్గాల నిర్ధారణకు సహాయపడే అతిపెద్ద సర్వే నౌక ఐఎన్ఎస్ సంధాయక్‌ను డిసెంబర్ 4న భారత నౌకాదళంలోకి చేర్చారు. ఈ శ్రేణిలోని 4 నౌకల్లో ఇది మొదటిది. దీన్ని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ నిర్మించింది.

అంతరిక్షంలో నీటి రిజర్వాయర్

- భూమిపైగల సముద్రాల కంటే ఎక్కువ నీటిని (140 ట్రిలియన్ రెట్ల ద్రవ్యరాశి) కలిగిన నీటి రిజర్వాయర్ అంతరిక్షంలో కనుగొన్నారు. అంతరిక్షంలో 12 బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'క్వాసర్ బ్లాక్ హోల్' చుట్టూ (తేలియాడుతూ) ఉన్న అతిపెద్ద నీటి రిజర్వాయర్‌ను డిసెంబర్‌లో ఖగోళ సైంటిస్టులు గుర్తించారు.

నీటి నాణ్యత సెన్సర్

- సూక్ష్మజీవులను (విద్యుత్ ఉత్పత్తి చేసే తరహా సూక్ష్మజీవులు-ఎలక్ట్రిజెన్స్) ఉపయోగించి నీటి నాణ్యతను కనుక్కోగల సెన్సర్‌ను ఐఐటీ ఢిల్లీ సైంటిస్టులు డిసెంబర్‌లో ఆవిష్కరించారు. ఈ ఎలక్ట్రిజెన్స్ ఉత్పత్తి చేసే విద్యుత్ కలుషిత జలాల్లో తగ్గిపోతూ ఉంటుంది. దీని ఆధారంగా ఈ సెన్సర్ పని చేస్తూ నీటి నాణ్యతను నిర్ధారిస్తుంది.